



## 100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై..

# కలెక్టర్ ఆరా?



## కోట్ల రూపాయల భూమి ఆక్రమణలో ఎవరీ వాటా ఎంత?

- జిహెచ్ఎంసి అనుమతులపైనే అనుమానాలు?
- రెవెన్యూ,ఇరిగేషన్ అధికారుల జాయింట్ సర్వే లేకుండానే లీగల్ అనుమతులు ఎలా..?
- కంచె చేనును మేస్తే కాపాడేదెవరు..?
- కబ్జాకోర్లు కొల్లగొడుతుంటే చూస్తూ ఊరుకుంటారా ?
- బ్రాహ్మణవాడి సర్వే నెంబరు 210 వ్యవహారంపై విమర్శల వెల్లువ

- చర్చనీయాంశంగా మారిన డిడి9 వార్త కథనం
- అక్రమ అనుమతులు జారీ చేసిన అధికారుల్లో కలవరం?

**డిడి9 వార్త, హైదరాబాద్ నిఘా విభాగం:** మహానగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ కేంద్రంగా బేగంపేటలోని బ్రాహ్మణ వాడి శివారులో సర్వే నంబర్ 210 వెలుగులోకి వచ్చిన రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా గురైందనే ఆరోపణల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన శాఖలైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, అలాగే జిహెచ్ఎంసి వర్గాలు మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ కొందరు అక్రమ రియాల్టర్లు సాగిస్తున్న దందాపై అధికారులు స్పందించకపోవడం వల్ల హైదరాబాద్‌లో భూకబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ రెవెన్యూ మండల పరిధిలో బేగంపేటలోని బ్రాహ్మణ వాడి సర్వే నంబర్ 210లోని విలువైన ప్రభుత్వ భూమిని శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ రెవిన్యూ,ఇరిగేషన్ అధికారుల జాయింట్ సర్వే రిపోర్ట్ లేకుండానే, క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేయకుండా 1027.61 చదరపు గజాల ప్రభుత్వ భూమికి లీగల్ అనుమతులు ఎలా వచ్చాయి అనే ఆరోపణలు తీవ్రంగా వస్తున్న నేపథ్యంలో నిర్మాణాలు చేపట్టడం పై విమర్శలు వినిపిస్తున్నాయి.అడిగే వారే లేరు కాబట్టే ఇలాంటి నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ,ఇరిగేషన్ జాయింట్ సర్వే లేకుండానే శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు జిహెచ్ఎంసి లీగల్ అనుమతులు ఎలా జారీ అయ్యాయన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వ భూమిని కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే కంచే చేనును మేసినది అనే చందాగా కొందరు ప్రభుత్వాధికారుల తీరు ఆయా శాఖలకే మచ్చ తెస్తుంది అనే విమర్శలు వస్తున్నాయి ఆయా శాఖల పని తీరు పాత్రలపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు తీవ్రంగా ఉన్నప్పటికీ రెవెన్యూ శాఖ నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని,కబ్జాగాళ్ల మాయలకు కొందరు అవినీతి అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు కూడా బయటకు వస్తున్నాయి.


2 | వార్త | DD9 Vaartha | శుక్రవారం | జనవరి-30-2026

రూ.100 కోట్ల..
ప్రభుత్వ భూమికి
శఠగోపం

### కలెక్టర్ ఆరా?

ఈ వ్యవహారం పెద్ద స్థాయిలో చర్చకు దారి తీస్తుండటంతో ఉన్నతాధికారులు, కలెక్టర్ స్థాయిలో విచారణ జరుగుతుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి రక్షణ లేకపోతే సామాన్య ప్రజల ఆస్తుల భద్రత ఎలా? అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.



### "ఆక్రమణ నిజమైతే చర్యలు తప్పవు" – తహసీల్దార్ ప్రేమ్ కుమార్

ఈ అంశంపై డిడి9 వార్త వివరణ కోరగా ఖైరతాబాద్ తహసీల్దార్ ఎం. ప్రేమ్ కుమార్ స్పందించారు.ఆక్రమణ నిజమైతే తప్పకుండా చర్యలు తీసుకుంటాం అని ప్రస్తుతం సర్వేయర్ అందుబాటులో లేదు అని శనివారం సర్వేయర్‌తో కలిసి స్థల పరిశీలన చేసి పూర్తి నివేదిక సిద్ధం చేస్తాం" అని తెలిపారు.



